:: “శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం” ::

:: శ్రీ భద్రాచల రామదాసు కీర్తన – 11.11.2022 ::

: : గానం : - డా॥ ఐ. శబరి గిరీష్, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. : :

**01.** పల్లవి : రామజోగి మందు కొనరే । ఓ జనులారా ॥
రామజోగి మందు కొనరే । ఓ జనులారా ॥ ॥ రామజోగి ॥

**02.** అనుపల్లవి : రామజోగి మందు మీరు ప్రేమతో భుజియించరయ్యా ।
కామ క్రోధముల నెల్ల కడకు పారద్రోలే మందు ॥ ॥ రామజోగి ॥

**03.** చరణం : మదమత్సరములను మాటలో నిలిపేటి మందు ।
గుదిగొన్న కర్మములను గూడక నెడదోలే మందు ॥ ॥ రామజోగి ॥

**04.** చరణం : కాటుక కొండల వంటి కర్మము లెడబాపే మందు ।
సాటిలేని జగమునందు స్వామి రామజోగే మందు ॥ ॥ రామజోగి ॥

**05.** చరణం : కోటి ధనముల ఇచ్చేదామని కొనబోయిన దొరకని మందు ।
సాటిలేని భాగవతులు స్మరణ చేసి తలచే మందు ॥ ॥ రామజోగి ॥

**06.** చరణం : వేషధారి మాయలనే వెతను వదిలించేటి మందు ।
పాషండ దుర్మార్గులను పావనుల జేయించే మందు ॥ ॥ రామజోగి ॥

**07.** చరణం : ముదముతో భద్రాద్రి యందు ముక్తిని పొందించే మందు ।
సదయుడైన రామదాసు సద్భక్తితో గొలిచే మందు ॥ ॥ రామజోగి ॥

\- - -